# అనధ్యాయము

మా తాతగారు కాశీభట్ల వీరరాఘవయ్య గారు అధ్యయనము చేయకూడని కాలం గురించి వారి నాన్నగారు శ్రీరాములు గారి వద్ద నుంచి , విద్య నేర్చుకున్న గురువుల నుంచి విన్న నియమాలు ఈ కింది విధంగా చెప్పారు.

అనధ్యాయములు రెండు రకాలు - నిత్యములు, నైమిత్తికములు.
నిత్యములు అంటే నిశ్చితంగా ఎప్పుడూ ఒకటే కాలంలో తప్పక వచ్చేవి - అమావాస్య, పౌర్ణమాసి, చతుర్దశి మొదలయినవి.

అధ్యయనం అంటే వేదాధ్యయనం అనే అర్థం , కానీ, వేదాధ్యయనానికి ఉన్న ఈ నియమాలే ఇతర విషయాలు బోధించే పాఠశాలలకి మార్గదర్శకం అయినాయి అని కూడా చెప్పారు.

ఇక్కడ ఒక వాక్యం గురించి చెప్పుకోవాలి "అమావాస్యా గురుం హంతి శిష్యం హంతి చతుర్దశీ" - అంటే అమావాస్య రోజున అధ్యయనం చేస్తే గురువు మరణిస్తాడు. చతుర్దశి రోజు అధ్యయనం చేస్తే శిష్యుడు మరణిస్తాడు అని అర్థం అన్న మాట.

ఇక నైమిత్తికము అంటే , ఏదో ఒక కారణం వల్ల వచ్చేది అన్న మాట - ఉదాహరణకి ఉరుములు మెరుపులతో కూడిన చాలా పెద్ద వర్షం వచ్చినప్పుడు, పాఠశాలకి ఎవరయినా పెద్దవారు వచ్చినప్పుడు అధ్యయనం జరగకుండా ఉండటం నైమిత్తికము.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఇలా అనధ్యాయా దినముల ఇంకా చాలా ఉన్నాయి. వాటి గురించిన వివరాలు క్రింద చూడండి

- వర్షాకాలంలో పగలు గాలి దుమారం వచ్చినప్పుడు
- ఉరుము , మెరుపు కలిసిన వర్షము వచ్చినపుడు
- ఉల్కాపాతం ఉన్నప్పుడు
- అకాలంగా మేఘాలు వచ్చినప్పుడు
- ఆకాశంలో విచిత్ర ధ్వనులు వినిపించినప్పుడు
- భూకంపము వచ్చినప్పుడు
- మంచు పట్టినప్పుడు
- దుమ్ముతో కలిసిన వర్షము పడినప్పుడు
- ఆకాశం ఎర్రగా ఉన్నప్పుడు
- నక్కలు , కుక్కలు కూయునప్పుడు
- గాడిదలు తెరిపి లేకుండా అరుస్తున్నప్పుడు
- గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు
- గురువు శిష్యుల మధ్యలో నుండి కప్ప, పిల్లి, కుక్క, పాము, ముంగిస, ఎలుక మొదలయిన జంతువులు వెళ్ళినప్పుడు
- గ్రామంలో దొంగలు పడ్డప్పుడు
- ఉపాకర్మ సమయంలో

ఇలా ఇంకా చాలా ఉన్నవి అని మా తాతయ్య చెప్పారు. ఇంకా మీకు తెలిసినవి ఉంటే తెలియచెయ్యమని విన్నపము.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

Keywords:

- anadhyAyamu
- varshaakaalamlO  pagalu gaali dumaaram vaccinappuDu
- urumu , merupu kalisina varshamu vaccinapuDu
- ulkaapaatam unnappuDu
- akAlamgaa mEghAlu vaccinappuDu
- aakaaSamlO vicitra dhwanulu vinipincinappuDu
- bhookampamu vaccinappuDu
- manchu paTTinappuDu
- dummutO kalisina varshamu paDinappuDu
- aakaaSam erragaa unnappuDu
- nakkalu , kukkalu kooyunappuDu
- gaaDidalu teripi lEkunDaa arustunnappuDu
- graamamlO agni pramaadam  jariginappuDu
- guruvu Sishyula madhyalO nunDi kappa, pilli, kukka, paamu, mungisa, eluka modalayina jantuvulu veLLinappuDu
- graamamlO  dongalu paDDappuDu
- upaakarma samayamlO
- nityamulu
- naimittikamulu



PDF created with pdfFactory trial version www.pdffactory.com